TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

## "టిఆర్‌సి–చర్చ – టిఎన్‌జివొ ప్రెసిడెంట్ శ్రీ జి. దేవీ ప్రశాద్ గారితో ముఖాముఖి"
## "ఆంధ్రప్రదేశ్ పునర్‌వ్యవస్థీకరణ–ఉద్యోగాల పంపిణీ ప్రక్రియ"

హైదరాబాద్, 03.05.2014:

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో "ఆంధ్రప్రదేశ్ పునర్‌వ్యవస్థీకరణ–ఉద్యోగాల పంపిణీ ప్రక్రియ" అనే అంశంపై టిఎన్‌జివొ ప్రెసిడెంట్ శ్రీ జి. దేవీ ప్రశాద్ గారితో ముఖాముఖిగా 120వ చర్చా కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ముఖ్యంగ నీళ్ళు, నిధులు, నియామకాలు నినాదంగా సఆబిగింది. నాన్ ముల్కీ ఉద్యమం గానీ, ఈరోజు వరకూ సాగిన ఉద్యమంలో ఉద్యోగాలే ప్రధాన అంశంగా సాగింది. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందినప్పటినుమచీ ఉద్యోగాల పంపిణీపై చర్చ జరుగుతూనే ఉంది. ఈ ఉద్యోగాల పంపిణీ కేవలం ఉద్యోగులకో, ఉద్యోగ సంఘాలకు సంబంధించినది కాదు. ఇది యావత్ తెలంగాణ భవిష్యత్తుకు ముడిపడి ఉన్న అంశం. మనం మొత్తం ఆంధ్రప్రదేశ్ పునర్‌వ్యవస్తీకరణ యాక్ట్–2014ను గనుక మనం గమనిస్తే అది మళ్ళీ తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మోసం చేసేటట్లుగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు నుంచి అన్ని ఒప్పందాలను ఉల్లంఘించడం జరిగింది. పెద్దమనుష్యుల ఒప్పందం కావచ్చు, పదకొండు సూత్రాల పథకం, ఐదు సూత్రాల పథకం, ముల్కీ ఒప్పందాలు, రాష్ట్రపతి ఉత్తర్వులు, 610 జీవో....ఇవన్నీ అమలు జరిగి ఉంటే ఈరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 42% తెలంగాణ ప్రాంతం వారు, 58% సీమాంధ్ర ప్రాంతం వాళ్ళు ఉండేవారు. కానీ అన్ని ఒప్పందాలు ఉల్లంఘించి అక్రమంగా రాష్ట్ర పరిధి ఉద్యోగాల్లో మెజారిటీ సీమాంధ్ర వాళ్ళే. స్థానికత ఆధారంగా ఉద్యోగాల పంపిణీ జరిగితే తెలంగాణ ఉద్యోగాలు తెలంగాణకు వస్తాయి కానీ ఆప్షన్ల ద్వారా సీమాంధ్రులను ఇక్కడ ఉంచడానికే ప్రయత్నాలు జరగడం శోచనీయం. మేము కమలనాథన్ కమిటీతో మాట్లాడుతున్నాం. ఇక్కడ సచివాలయ ఉద్యోగులు తెలంగాణలో సరిపోకపోతే జిల్లావారి ఉద్యోగాలను ఇక్కడికి డిప్యుటేన్ మీద తేవాలని కోరుతున్నాం. ఎక్కడి ఉద్యోగులు అక్కడే ఉంటే అక్రమంగా ఇక్కడికి వచ్చిన రాష్ట్ర పరిధి ఉద్యోగుల్లో 40 వేలమంది ఉద్యోగులు ఇక్కడే ఉండి తెలంగాణ ఉద్యోగాలు కొల్లగొట్టే అవకాశం ఉంది అంతేగాక జయభారత్ కమిటీ చెప్పిన 50 వేల ఉద్యోగాలు మొత్తం 90,000...సుమారు లక్ష ఉద్యోగాలు తెలంగాణ ప్రజలు ఉద్యోగాలు కోల్పోతారు. అంతేకాక ప్రమోషన్లకు సంబంధించిన నష్టాలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి తెలంగాణలో వచ్చే మొదటి ప్రభుత్వం దీన్ని తప్పకుండా పట్టించుకుని మాకు తెలంగాణ ఉద్యోగులే కావాలనే ముంఖ్యమంత్రి మాత్రమే కావాలని, అది మాత్రమే తెలంగాణకు మంచి పరిణామమని నేను కోరుకుంటున్నాను.

కమలనాథన్ కమిటీ తెలంగాణకు ఎటువంటి అన్యాయం చేసినా తెలంగాణ ప్రజలు మళ్ళీ ఉద్యమం చేస్తారు. అది తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని మించి ఉంటుంది. కాబట్టి ఎటువంటి వివక్ష లేకుండా

TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

ఉద్యోగాల పంపిణీ జరగాలి. హార్టీ కల్చర్ విశ్వ విద్యాలయంలో గార్డెన్ వింగ్ కోసం మూడు రోజులుగా పోరాటం చేస్తే ఇప్పుడు అది జిల్లా వింగ్‌గా ఉండే అవకాశం ఉంది. తెలంగాణ ఎమ్ఆర్ఒ, తహసీల్దార్లు ఎక్కడివాళ్లకో ఇక్కడి రెసిడెన్షియల్ సర్టిఫికెట్ ఇస్తున్నారు. దీన్ని మానుకోవాలి. ఈ మధ్య ఒకాయన నేను 1వ తరగతి నుండి 9వ తరగతి వరకూ వనస్థలిపురంలో చదివాను. 10వ తరగతి మాత్రమే మచిలీపట్నంలో చదివాను అని వాదిస్తున్నాడు. ఆయన చదివిన సమయంలో వాస్తవంగా వనస్థలిపురం కాలనీ లేదు. హై స్కూల్ అసలే లేదు. ఈ విషయం కమలనాథన్ కమిటీకి ఎవరు చెప్పాలి? సి ఎస్‌కు ఎవరు చెప్పాలి? కాబట్టి తెలంగాణకు అన్యాయం జరగకుండా ఒక పరిశీలన కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎమ్.శ్యాం ప్రసాద్ రెడ్డి, నరేందర్ పద్మశాలి, ఎన్. శివాజి, ముత్యంరెడ్డి, చల్లా కృష్ణారెడ్డి, ఎస్. రఘునాథ్, మధుసూదన్, ఎమ్ లక్ష్మారెడ్డి, పి.వెంకటేశం, ఎ.ప్రభాకర్, జి.సుదర్శన్, టి.ప్రేమ్‌కుమార్, కె.రాజేశ్వర్, కె.సురేష్, బి.సుధాకర్, చంద్రశేఖర్, సురేష్....తదితరులు పాల్గొన్నారు.

బోనకుర్తి సోమేశ్వర్
టిఆర్‌సి